**Publication:** Sakshi
**Date:** 03/08/2016
**Edition:** Hyderabad
**Page No:** 14
**Headline:** Quiz improves intelligence

# మేథస్సును పెంచే క్విజ్



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రీ: క్విజ్ పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ప్రొఫెసర్ డీఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టీసీఎస్ ఆధ్వర్యంలో టీసీఎస్ ఐటీ విజ్-2016 క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నగరంలోని 77 పాఠశాలలకు చెందిన 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు సయ్యద్ ఎండీ హష్మి, హుస్సేన్ అహ్మద్‌లు విజేతలుగా నిలిచారు. విజేతలు ముంబైలో జరిగే జాతీయ ఫైనల్స్‌లో పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు.